## అద్వితీయంగా విజయవంతంగా ముగిసిన మూడవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

మార్చ్ పది, పదకొండు తారీకులలో హ్యూస్టన్ నగరంలోని సైంట్ థామస్ యూనివర్సిటీ జోన్స్ హాల్ ప్రాగణం జరిగిన మూడవ ప్రపంచ సాహితీ సదస్సు అనూహ్యమైన స్థాయిలో విజయవంతంగా ముగిసింది. అనేక దేశాలనుంచి వేంచేసిన మూడు వందలమండి అతిథులతో, అతిరథ, మహారథులతో పండగ వాతావరణం జరిగిన ఈ తెలుగు సాహిత్య సమావేశాలు భారత దేశం ఎల్లల దాటి విదేశాలలో కేవలం తెలుగు భాషా, సాహిత్యాలకి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిన మొట్టమొదటి సమావేశంగా పలువురు ప్రకటించారు.

1. సదస్సు ఫొటోలు: (Courtesy Hema Nalini Tallavajjula, Chalapathi Akkaraju & several volunteer photographers)

https://picasaweb.google.com/118322101400606000726/3rdPrapanchaSadassuMarch10112012HoustonTX#

2. TV9 Special Broadcast:
http://m.youtube.com/watch?v=ZfLqZfwJtZ0

3. Video Links: (Courtesy Sudesh Pillutla, Anil Kumar and TV 9)

Life time Acheievment Awards
http://www.youtube.com/watch?v=DjWPy4hsYzc
http://www.youtube.com/watch?v=hvqvpUt2Hok&feature=relmfu

Inagural Session - 1 - http://www.youtube.com/watch?v=qww-ubNZb_8

TANA Awards - http://www.youtube.com/watch?v=gqZKaEbm6Vc
http://www.youtube.com/watch?v=gqZKaEbm6Vc&feature=relmfu

Inaugural Speech by D. Kameswari:
http://www.youtube.com/watch?v=oHUDvj5KPQQ

Invited Guest Speech by Akkiraju Ramapathi Rao:
http://www.youtube.com/watch?v=1wVArEwsQKM

Keynote Address by Velcheru Narayana Rao -
http://www.youtube.com/watch?v=nN9a7xeUcNo

http://www.youtube.com/watch?v=nN9a7xeUcNo&feature=relmfu

Chief Guest Speech by Bhuvana Chandra -
http://www.youtube.com/watch?v=BC6D-nwrRM4
http://www.youtube.com/watch?v=nN9a7xeUcNo&feature=relmfu

Janta Kavulu Asu Prasangam - http://www.youtube.com/watch?v=VkzG9baUWz4
http://www.youtube.com/watch?v=VkzG9baUWz4&feature=related

Invited Guest Speech by Dwana Sastry-
http://www.youtube.com/watch?v=9CaMKogV8nA
http://www.youtube.com/watch?v=9CaMKogV8nA&feature=relmfu

Sadassu Ekagreeva Teermanam:
http://www.youtube.com/watch?v=YqcGgYfRjU4&feature=relmfu

Daniel Negers, France:
http://www.youtube.com/watch?v=srcp59kB1iY&feature=relmfu

A few Sweeya Kavitha Pathanam:
Pavani Sudhakar:
http://www.youtube.com/watch?v=Eb8DL1AHY6k&feature=related
Uma Pochampalli: http://www.youtube.com/watch?v=RNF6INJ0NkU
Uma Kosuri:http://www.youtube.com/watch?v=TGZmqfkZdQk&feature=relmfu
Siva Kumar: http://www.youtube.com/watch?v=sVVEjnXwM-I&feature=relmfu
Rao Tallapragada:
http://www.youtube.com/watch?v=ND4XLl50QQ8&feature=relmfu

## సదస్సు సమగ్ర సమీక్ష: (సత్యభామ పప్పు సౌజన్యంతో)

"మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అంటూ శ్రావ్యమైన గీతికతో సదస్సుకి శుభారంభం జరిగింది. హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఆకునూరి శారద ఆహూతులకి ఆత్మీయ ఆహ్వానం పలికారు. వంగూరి ఫౌండేషన్ అధ్యక్షులు, సదస్సు ప్రధాన నిర్వాహకులు శ్రీ వంగూరి
చిట్టెన్ రాజు సభకు తొలి పలుకులందించి ప్రధాన అతిథులు కళాప్రపూర్ణ డా. అవసరాల (వింజమూరి) అనసూయాదేవి, శ్రీమతి డి.కామేశ్వరి, శ్రీ అక్కిరాజు రమాపతిరావు, శ్రీ భువనచంద్ర, శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, శ్రీ ద్వా.నా. శాస్త్రి, శ్రీ వేల్చేరు నారాయణరావు, శ్రీ పెమ్మరాజు వేణుగోపాల రావు. గురు సహస్రావధాని శ్రీ

డా.కడిమెళ్ళ వరప్రసాద్, సహస్రావధాని శ్రీ కోట లక్ష్మీనరసింహం గార్లను వేదిక మీదకి సాదరంగా ఆహ్వానించారు.

కళాప్రపూర్ణ డా. అవసరాల (వింజమూరి) అనసూయాదేవి గారిచేత జ్యోతి ప్రజ్వలనంతో సభలు లాంఛనపూర్తిగా ప్రారంభమయ్యాయి. అమెరికాలో పుట్టి పెరుగుతున్న మన పిల్లలకు తెలుగు భాష నేర్పుతూ, మన సంస్కృతిని అవిఛ్చిన్నంగా కొనసాగించే గురుతరమైన బాధ్యత చేపట్టిన తెలుగు గురువులకు సత్కారం ఈనాటి సదస్సులో ప్రారంభ అంశం. రాచకొండ శాయి గారి నిర్వహణలో తెలుగు గురువులైన శ్రీమతి నందుల సుజాత, శ్రీమతి గురుగంటి అపర్ణ, శ్రీ కంబాల వీరభద్ర రావు, శ్రీమతి నర్రా మమత, శ్రీమతి నర్రా పద్మలత, శ్రీమతి మాలారావు, శ్రీ రాయవరం భాస్కర్, శ్రీ సరిదే సుధీర్, శ్రీ రుద్రావఝుల విజయ్, శ్రీమరి అక్కల విజయలక్ష్మి, శ్రీమతి వేదాంతం గాయత్రి గార్లకు ఘనంగా సత్కారం జరిగింది. సహస్రావధానులైన జంటకవులు ఈ అధ్యాపకులకు ఆశీర్వచన పద్యాలను అందించారు.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి డి కామేశ్వరి గారు ప్రారంభోపన్యాసం చేయగా, అక్కిరాజు రమాపతిరావు గారు ప్రధానోపన్యాసం చేసారు. వేల్చేరు నారాయణరావు గారు కీలకోపన్యాసం చేసారు. అటుపైన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు, భువనచంద్ర గారు, పారిస్ నుంచి వచ్చిన ఫ్రెంచ్ పౌరుడు డానియేల్ నెగెర్స్ స్వచ్ఛమైన తెలుగు భాషలో తమ సందేశాలను వినిపించారు.

తరువాత వంగూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉగాది ఉత్తమ రచనల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. "నా మొట్టమొదటి కథ" విభాగంలో విజేతలుగా వల్లూరి రేవతి, కోసూరి ఉమాభారతి, వీరెల్లి రవి ఎన్నిక కాగా, "నా మొట్టమొదటి కవిత" విభాగంలో ఇందుపల్లి రమేష్, పి. హిమకిరణ్ విజేతలుగా నిలిచారు. ఉత్తమ కథానికా రచయితలుగా మందపాటి సత్యం, వేమూరి వేంకటేశ్వరరావు, డొక్కా శ్రీనివాస ఫణికుమార్ ఎన్నికయ్యారు. ఉత్తమ కవితకు ఉమ ఇయ్యుణ్ణి, డొక్కా శ్రీనివాస ఫణికుమార్, మాదిన రామకృష్ణ, జొన్నలగడ్డ మూర్తి విజేతలుగా ఎన్నికయ్యారు. బహుమతి ప్రదానం పూర్తయ్యాక వంగూరి ఫౌండేషన్ గౌరవ సంపాదకులు శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావు గారు వేదికనలంకరించిన అతిథులందరికీ జ్ఞాపికలను బహూకరించారు.

అనంతరం శ్రీ వంగూరి చిట్టెన్ రాజు మూడవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుని పురస్కరించుకుని "తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధి కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం చేపట్టవలసిన నిర్మాణాత్మకమైన కార్యక్రమాల" విషయమై ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభా నిర్వహణలో కీలక అంశాలను ప్రకటించి, సదస్సులోని వివిధ అంశాలను నిర్వహించబోతున్న నిర్వాహకులను సభకు పరిచయం చేసారు.

భోజన తాంబూలాదులు పూర్తి కాగానే, మనసుకింపైన సాహిత్య భోజన కార్యక్రమం ప్రారంభమయ్యింది. పుస్తకావిష్కరణతో మధ్యాహ్న కార్యక్రమం మొదలయ్యింది. తెన్నేటి సుధాదేవి గారి "అమ్మ" కవితా సంకలనాన్ని శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావు, శొంఠి శారదాపూర్ణ గారి "ప్రతీచి లేఖలు" మరియు శరద్ద్యుతి పుస్తకాలని శ్రీమతి డి కామేశ్వరి, కన్నెగంటి చంద్రగారి కథాసంకలనం మూడో ముద్రణని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు, పి.ఎస్. లక్ష్మీరావు గారి "లక్ష్మీస్ టేబుల్" అనే దక్షిణ భారత శాకాహార వంటల పుస్తకాన్ని శ్రీ భువనచంద్ర ఆవిష్కరించగా, శ్రీమతి రెంటాల కల్పనా "తన్ హాయీ" నవల, ఉమా పోచంపల్లి గారి "వర్షించవే నీలి మేఘమా" కవితా సంకలనం, ఉమా ఇయ్యుణ్ణి గారి ఓ అమ్మ ఆక్రోశం" నవలలని కె. శ్రీనివాసరావు గారు, శ్రీమతి కళాప్రపూర్ణ వింజమూరి అనసూయాదేవిగారి "ఎందరో మహానుభావులు" పుస్తకాన్ని శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారు,  "డి. కామేశ్వరి కథలు" పుస్తకం, దివ్య గారి "అదృష్టవంతుడు" పుస్తకాలని వంగూరి చిట్టెన్ రాజు, ద్వానా శాస్త్రి గారి తెలుగు సాహిత్య చరిత్ర గ్రంధాన్ని వెల్చేరు నారాయణ రావు గారు, వంగూరి చిట్టెన్ రాజు "అమెరికాకమ్మ కథలు"  వెరసి పధ్నాలుగు తెలుగు పుస్తకాలు ఈ మహా సభలలో ఆవిష్కరించబడ్డాయి.

ప్రత్యేక ఆహ్వానితులైన బ్రిటన్ నివాసి మాదిన రామకృష్ణగారు "ఐరోపాలో తెలుగు సాహిత్యం" అన్న అంశంపై మాట్లాడగా, "మధ్యప్రాచ్యదేశంలో తెలుగు స్థితిగతుల"పై శ్రీ బి.వి. రమణగారు ప్రసంగించారు. ఫ్రాన్స్ నుంచి సదస్సుకి విచ్చేసిన శ్రీ డేనియల్ నెజెర్స్ ఆంధ్రసాహిత్యంలో జానపద కథలూ కవిత్వాలతో ఒక ఫ్రెంచ్ దేశపు పరిశోధకుడిగా తన అనుభవాల గురించి మాట్లాడారు. శ్రీ కృత్తివెంటి శ్రీనివాసరావుగారు తెలుగుసాహిత్యానికి సాహిత్య అకాడెమీ చేస్తున్న కృషి గురించి మాట్లాడగా, శ్రీ ద్వా.నా. శాస్త్రి "తెలుగు కవిత్వంలో హాస్యం" అన్న అంశంపై అనర్గళంగా మాట్లాడి శ్రోతలను ఆనందింపచేసారు. రాయవరం భాస్కర్ గారు "నీతి పద్యాలు సమకాలీన విశ్లేషణ" అన్న అంశంపై మాట్లాడారు.  సహస్రావధానులు శ్రీ కడిమెళ్ళ వరప్రసాద్, శ్రీ కోట లక్ష్మీ నరసింహం గార్లు కలిసి చేసిన జంట కవుల ఆశుప్రసంగం సదస్యులను బాగా  అలరించింది.

తరువాత స్వీయరచనా పఠనం జరిగింది. ఈ అంశాన్ని కిరణ్ ప్రభ నిర్వహించగా, రాయుడు వృద్ధుల, గిరిజాశంకర్, ఉమాభారతి, పోచంపల్లి ఉమాదేవి, తుమ్మల కుటుంబ రావు, కిరణ్ చక్రవర్తుల, జొన్నలగడ్డ మూర్తి, కొమరవోలు సరోజ, వెంకటరాజు, రామకృష్ణ మాదిన,  ముత్యాల సీత మొదలైన 20 రచయితలు తమ రచనలను చదివి వినిపించారు.

తరువాత విశ్వవిద్యాలయ వేదికను "పిల్లలలో పఠనాసక్తి పెంపొందించడం ఎలా?" అన్న నాందీ ప్రస్తావనతో జంపాల చౌదరిగారు నిర్వహించారు. వేమూరి వేంకటేశ్వరరావుగారు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బెర్క్ లీ లో జరుగుతున్న తెలుగు విద్యాబోధన గురించి మాట్లాడారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు పోకల శిరీష, కొవ్వలి ఆరతి కామేశ్వరి, విరళ్ భాయ్ భక్త, క్రిస్టఫర్ జాన్ బ్రాం, శొంఠి పూజ లకు తానా పురస్కారాలు

బహూకరించడం జరిగింది. వంగూరి ఫౌండేషన్ వారి ఉత్తమ విద్యార్థి పురస్కారం కర్స్ టెన్ డి. కాలవే కి లభించింది. పురస్కారాల బహుమానం తోటకూర ప్రసాద్, అఫ్సర్, వేల్చేరు నారాయణరావు గార్ల చేతుల మీదుగా జరిగింది.

ఈ కార్యక్రమం అనంతరం, సాహితీసదస్సుకి మకుటాయమానమైన "జీవన సాఫల్య పురస్కార మహాసభ" వేడుకగా జరిగింది. శ్రీమతి డి.కామేశ్వరికి, శ్రీ అక్కిరాజు రమాపతిరావుకి వంగూరి ఫౌండేషన్ వారు లైఫ్ టైం అఛీవ్మెంట్ అవార్డులను అందిస్తూ కిరీటాలతో, కర్పూర దండలతో, దుశ్శాలువలతో, సన్మాన పత్రాలతో గౌరవించారు. తరువాత సన్మాన గ్రహీతలకు పుష్పాభిషేకం కావించారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ సత్కారాన్ని సభికులందరూ కరతాళధ్వనులతో ఆదరించారు.

సాయంకాలం ఏడున్నరకు తెలుగు సాంస్కృతిక సమితి వారు ఆహూతులందరికీ ఏర్పాటు చేసిన గౌరవవిందుతో సదస్సు మొదటిరోజు కార్యక్రమం సంపూర్ణమయ్యింది.

ఆదివారం హ్యూస్టన్ తెలుగువారికి ఉత్సాహంగా తెల్లవారింది. సదస్సు స్థలానికి చేరుకున్నవారంతా ఫలహారాలు సేవించి శనివారం నాడిచ్చిన గొలుసుకథకి తామిచ్చిన ముగింపులని నిర్వాహకులకి సమర్పించారు.

తొమ్మిది గంటలకు "జయజయజయ ప్రియభారత జనయిత్రీ" అన్న గీతంతో సభ ప్రారంభమయ్యింది. రెండవరోజు ప్రారంభ వేదిక ప్రారంభోపన్యాసం "మాండలీకంలో రచనలు" అన్న అంశంపై నందుల సుశీలాదేవిగారు చేసారు. అనంతరం సహస్రావధానులు డా.కడిమెళ్ళ వరప్రసాద్ మరియు కోట లక్ష్మీనరసింహం గార్లు జంటకవుల ఆశుప్రసంగం చేసారు.

భువనచంద్ర గారు "సినిమాపాటలో సాహిత్యం" గురించి మాట్లాడగా, శ్రీమతి డి.కామేశ్వరి "తెలుగు కథ పరిణామం" గురించి మాట్లాడారు. వేమూరి వెంకటేశ్వరరావు గారు "తెలుగులో వై-కల్పనలు" అన్న అంశంపై ప్రసంగించగా, వంశీరామరాజు గారు "ఆంధ్రప్రదేశ్ లో సాహిత్య ప్రభంజనం" అన్న విషయమ్మీద మాట్లాడారు.

రెండవ ప్రసంగ వేదిక శ్రీ వై.వి.రావు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో తోటకూర ప్రసాద్ గారు "తెలుగు సాహిత్యంలో విదేశీయుల పాత్ర" గురించి మాట్లాడగా, మద్దుకూరి చంద్రహాస్ గారు "కవితా సాక్షాత్కారం" అన్న

అంశంపై ఉత్తేజభరితంగా ప్రసంగించారు. జువ్వాది రమణగారు "తొలి తెలుగు కవిత్వం" గురించి మాట్లాడగా, మూర్తి జొన్నలగెడ్డ గారు "మనోళ్ళు" పై ప్రసంగించారు.

మూడవ ప్రసంగ ఇన్నయ్య నరిశెట్టి గారు "మానవ విలువలు విప్పారచేద్దాం" అంటూ ప్రసంగించగా, శ్రీనివాసఫణికుమార్ డొక్కా గారు "ఇంకెన్నాళ్ళుంటుంది" అంటూ హాస్యస్ఫోరకంగా మాట్లాడారు. రావు తల్లాప్రగడ గారు "ధూర్జటి విలక్షణత" అన్న అంశంపై మాట్లాడుతూ ధూర్జటి కావ్యాల్లో నిందాస్తుతి గురించి సాధికారికంగా మాట్లాడారు. తెన్నేటి సుధాదేవిగారు "తెలుగు కవితా వికాస క్రమం" గురించి మాట్లాడగా, పెమ్మరాజు వేణుగోపాలరావుగారు సదస్సులో ఏం సాధించాం అని సమీక్ష చేసారు.

భోజన విరామం తరువాత నాలుగవ ప్రసంగ వేదిక కోసూరి ఉమాభారతిగారి నిర్వహణలో జరిగింది. ఇందులో మంగళగిరి ప్రమీలాదేవి "ఆరువందల పదసాహిత్యం" అన్న అంశం మీద మాట్లాడగా, భాస్కర్ పులికాల్ గారు "అక్కడా ఇక్కడా తెలుగు కథ వ్రాయడంలో తేడాలు" అన్న అంశంపై మాట్లాడారు. మల్లవరపు అనంత్ "తెలుగు నుడికారం" మీద ఉపన్యసించగా, నసీం షేక్ గారు "తెలుగు సాహిత్యంపై మార్క్సిజం ప్రభావం" అన్న అంశంపై మాట్లాడారు. శారదాపూర్ణ గారు "తెలుగు సాహిత్యంలో సంగీత శాస్త్రాలు" అన్న అంశంపై మాట్లాడగా, బాలాంత్రపు రమణ శారద గార్లు మనుచరిత్రపై ప్రసంగించారు.

చిన్న తేనీటి విరామం తరువాత సదస్సు ముగింపు వేదికలో వంగూరి చిట్టెన్రాజు గారు బహిరంగ చర్చను నిర్వహించారు. అమెరికా మరియు తెలుగునాట భాష, సాహిత్య పురోగతి, సమస్యలపై అవగాహన, మన కర్తవ్యం, మొదలైన కీలక అంశాలపై సమగ్రమైన చర్చ జరిగింది.

నన్నయాదుల కన్నతల్లికి సన్నజాజుల మాలలు అర్పిస్తూ, అమెరికాలో తెలుగుతల్లికి సాహిత్యాలంకరణలు చేస్తూ వందన సమర్పణతో మూడవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు దిగ్విజయంగా పూర్తయ్యింది.



దీపప్రజ్వలనతో మూడవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సును ప్రారంభిస్తున్న డి. కామేశ్వరి, భువన చంద్ర, ద్వానా శాస్త్రి, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మరియు ఇతర ఆహ్వానిత అతిధులతో సభా నిర్వాహకులు వంగూరి చిట్టెన్ రాజు (వంగూరి ఫౌండేషన్ అధ్యక్షులు), శారదా ఆకునూరి (తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు)



ప్రధానోపన్యాసం చేస్తున్న భువన చంద్ర



ప్రారంభోపన్యాసం చేస్తున్న డి. కామేశ్వరి



ముగింపు వేదిక నిర్వహిస్తున్న వంగూరి చిట్టెన్ రాజు, శారద ఆకునూరి మరియు ఇతర కార్యనిర్వాహక సభ్యులని సత్కరిస్తున్న భువన చంద్ర, యార్లగడ్డ, వంశీ రామరాజు, ద్వానా శాస్త్రి తదితరులు